



మంత్రి సబితా ఇంద్రారెడ్డి సమక్షంలో బీఆర్ఎస్ పార్టీలో చేరిన కేబీ తండాకు చెందిన బీజేపీ, కాంగ్రెస్ నాయకులు, పెండ్యాల గ్రామానికి చెందిన ముస్లిం నాయకులు, గుమ్మడవెల్లి, గుమ్మడవెల్లి తండాకు చెందిన బీజేపీ యువకులు

# మీ ఇంటి ఆడబిడ్డను.. ఆశీర్వదించండి

## మంత్రి సబితా ఇంద్రారెడ్డి రోడ్ షో

- భారీగా హాజరైన ప్రజలు.. మంత్రికి ఘన స్వాగతం
- మంత్రి సమక్షంలో బీఆర్ఎస్‌లో భారీగా చేరికలు




తుక్కగూడ మంఖాల్‌లో ఓటర్లకు దండం పెడుతున్న మంత్రి సబితాఇంద్రారెడ్డి .. భారీగా హాజరైన ప్రజలు

బడంగ్‌పేట్, నవంబర్ 21 : మీ ఇంటి ఆడబిడ్డగా మరోసారి ఆశీర్వదించండి.. మరింత అభివృద్ధి చేస్తానని విద్యాశాఖ మంత్రి, బీఆర్ఎస్ అభ్యర్థి సబితాఇంద్రారెడ్డి తెలిపారు. తుక్కుగూడ మున్సిపాలిటీ పరిధిలోని మంఖాల్, బడంగ్‌పేట్ మున్సిపల్ కార్పొరేషన్ పరిధిలోని శివ నారాయణ పురం, 28వ డివిజన్ గాంధీనగర్ చౌరస్తాలో రోడ్ షో కార్యక్రమం నిర్వహించారు. అడుగడుగున గులాబీ పూలు చల్లుతూ మంత్రికి అపూర్వ స్వాగతం పలికారు. భారీ గజమాలతో సత్కరించారు. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ.. ముక్కుమొఖం తెలియని వాళ్లకు ఓటేస్తే మహేశ్వరం నియోజకవర్గంలో అభివృద్ధి ఆగిపోతుందని తెలిపారు. మతం పేరుతో కులం పేరుతో కలహాలు పెట్టే వాళ్లకు ఓటు వేయొద్దని.. అభివృద్ధికి పట్టం కట్టాలని కోరారు. వేలాది కోట్లతో మహేశ్వరం నియోజకవర్గం అభివృద్ధి చేశాను కనుకే ఓట్లు అడుగుతున్నానని తెలిపారు. రానున్న కాలంలో తుక్కగూడ ప్రాంతం మరో హైటెక్ సిటీగా మారుతుందని.. మరోసారి ఆశీర్వదించి అసెంబ్లీకి పంపాలని కోరారు. ఈ కార్యక్రమంలో రంగారెడ్డి జడ్పీ చైర్ పర్సన్ తీగల అనితారెడ్డి, తుక్కుగూడ మున్సిపాలిటీ వైస్ చైర్మన్ భవానీవెంకట్‌రెడ్డి, టీఆర్ఎస్ పార్టీ అధ్యక్షుడు లక్ష్మయ్య, బడంగ్‌పేట్ మున్సిపల్ కార్పొరేషన్ కార్పొరేటర్ సుర్ణగంటి అర్జున్, పెద్దబావి ఆనంద్‌రెడ్డి, వెంకట్‌రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

***సీఎం కేసీఆర్ నాయకత్వమే.. శ్రీరామ రక్ష***

మహేశ్వరం, నవంబర్ 21: మహేశ్వరంలో బీజేపీ, కాంగ్రెస్ ఓటమి ఖాయమని.. సీఎం కేసీఆర్ నాయకత్వమే తెలంగాణకు శ్రీరామ రక్ష అని మహేశ్వరం అభ్యర్థి, మంత్రి సబితా ఇంద్రారెడ్డి తెలిపారు. కేబీ తండాకు చెందిన 40 మంది కాంగ్రెస్, బీజేపీ నాయకులు మంగళవారం బీఆర్ఎస్ నాయకులు మినాజ్ పటేల్, కరోళ్ల చంద్రయ్య ఆధ్వర్యంలో, పెండ్యాల గ్రామానికి చెందిన 50మంది ముస్లిం మహిళలు, యువకులు గ్రామ సర్పంచ్ మంత్రి సంధ్యారాజేశ్ ఆధ్వర్యంలో మంత్రి సబితా ఇంద్రారెడ్డి సమక్షంలో వేర్వేరుగా బీఆర్ఎస్ పార్టీలో చేరారు. వారికి గులాబీ కండువాలు కప్పి పార్టీలోకి ఆహ్వానించారు. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ.. నియోజకవర్గంలో బీఆర్ఎస్ పార్టీ తిరుగులేని శక్తిగా అవతరించిందని తెలిపారు. కాంగ్రెస్, బీజేపీ నాయకులు ఎన్ని కుట్రలు, కుతంత్రాలు చేసిన నియోజకవర్గంలో ఎగిరేది గులాబీ జెండానే అని ధీమా వ్యక్తం చేశారు. నియోజకవర్గంలో జరుగుతున్న అభివృద్ధి పనులకు ఆకర్షితులై బీఆర్ఎస్ పార్టీలో జోరుగా చేరికలు జరుగుతున్నాయని తెలిపారు. బీఆర్ఎస్‌తోనే అన్ని వర్గాల ప్రజలు సభిక్షంగా ఉన్నారని.. మూడోసారి బీఆర్ఎస్ ప్రభుత్వం ఏర్పడుతుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో నాయకులు కూన యాదయ్య, అంబయ్య యాదవ్, ఆనందం, కాకి కుమార్, మనోహర్, దుడ్డు కృష్ణ యాదవ్, అశోక్, మోతిలాల్ నాయక్, బాలునాయక్, రాజు, ఎస్‌కే ఆజాం, రాజు తదితరులు పాల్గొన్నారు.



మంత్రి సబితా ఇంద్రారెడ్డి సమక్షంలో బీఆర్ఎస్ పార్టీలో చేరిన చామల శైలజారెడ్డి

***ప్రతిపక్షాల మాటలు నమ్మొద్దు***

కందుకూరు, నవంబర్ 21 : ప్రతిపక్షాల మాటలు నమ్మి ప్రజలు మొసపోవద్దని మంత్రి సబితా ఇంద్రారెడ్డి తెలిపారు. గుమ్మడవెల్లి, గుమ్మడవెల్లి తండాకు చెందిన అనేక మంది బీజేపీ పార్టీకి చెందిన యువకులు బీఆర్ఎస్ పార్టీలో చేరారు. వారికి కండువాలు కప్పి పార్టీలోకి ఆహ్వానించారు. కార్యక్రమంలో మార్కెట్ కమిటీ చైర్మన్ సురుసాని సురేందర్‌రెడ్డి, మండల అధ్యక్షుడు మన్నే జయేందర్ ముదిరాజ్, మహిళా అధ్యక్షురాలు ఎంపీటీసీ తాండ్ర ఇందిరమ్మ దేవేందర్, మాజీ ఎంపీపీ వట్నాల శోభాఈశ్వర్‌గౌడ్, పీఏసీఎస్ చైర్మన్ చంద్రశేఖర్, డైరెక్టర్ దేవీలాల్, మాజీ చైర్మన్ ర్యాపాకు ప్రభాకర్‌రెడ్డి, రాణాప్రతాప్, కిషన్ రాజ్ చౌహాన్ పాల్గొన్నారు.

***సొంతగూటికి చేరుకున్న చామల శైలజారెడ్డి***

ఆర్కేపురం, నవంబర్ 21 : బీఆర్ఎస్ మహిళా విభాగం ఆర్కేపురం డివిజన్ మాజీ అధ్యక్షురాలు చామల శైలజారెడ్డి మంగళవారం మంత్రి సబితా ఇంద్రారెడ్డి సమక్షంలో బీఆర్ఎస్‌లో చేరారు. ఇటీవల కాంగ్రెస్‌లో చేరిన ఆమె తిరిగి మంత్రి సమక్షంలో సొంతగూటికి చేరుకుంది. కాంగ్రెస్ పార్టీలో కొట్లాటలేతప్ప, ప్రజల సంక్షేమం గురించి వారికి పట్టదన్నారు. అనంతరం శైలజారెడ్డి మాట్లాడుతూ.. కాంగ్రెస్ పార్టీలో మాటలు తప్ప చెతలు లేవన్నారు. నాయకులకు సరైన గౌరవం లేదని, అందుకే సొంతగూటికి చేరుకున్నానని తెలిపారు. ఈ కార్యక్రమంలో సరూర్‌నగర్ మాజీ కార్పొరేటర్ పారుపల్లి అనితాదయాకర్‌రెడ్డి, స్వప్నారెడ్డి, ఉషారెడ్డి తదితరులు ఉన్నారు.

***సబితా ఇంద్రారెడ్డితోనే నియోజకవర్గం అభివృద్ధి***

మహేశ్వరం, నవంబర్ 21: మంత్రి సబితా ఇంద్రారెడ్డితోనే నియోజకవర్గం అభివృద్ధి చెందుతుందని పీఏసీఎస్ డైరెక్టర్ పొల్కం బాలయ్య తెలిపారు. మహేశ్వరం మండల కేంద్రంలో ప్రచారం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ముస్లిం నాయకుడు సలీం ఖాన్ తదితరులు పాల్గొన్నారు.

***అభివృద్ధికి పట్టం కట్టాలి***

కందుకూరు, జనవరి 21 : అభివృద్ధికి పట్టం కట్టాలని జడ్పీటీసీ బొక్క జంగారెడ్డి తెలిపారు. రాష్ట్ర విద్యాశాఖ మంత్రి సబితా ఇంద్రారెడ్డిని గెలిపించాలని కోరుతూ మంగళవారం దన్నారం గ్రామంలో ఇంటింటికి వెళ్లి ప్రచారం నిర్వహించారు. కార్యక్రమంలో సర్పంచ్ శ్రీదేవి, డైరెక్టర్ పిట్టల పాండు ముదిరాజ్, నర్సింహ, శేఖర్‌రెడ్డి, ఢిల్లీ శ్రీధర్ ముదిరాజ్ పాల్గొన్నారు.

***సబితాఇంద్రారెడ్డి గెలుపు తథ్యం***

ఆర్కేపురం, నవంబర్ 21 : మంత్రి సబితాఇంద్రారెడ్డి నేతృత్వంలో మహేశ్వరం నియోజకవర్గం అన్ని రంగాల్లో అభివృద్ధి జరిగిందని బీఆర్ఎస్ సరూర్‌నగర్ డివిజన్ మాజీ అధ్యక్షుడు ఇంటూరి అంకిరెడ్డి తెలిపారు. సరూర్‌నగర్ డివిజన్ బీఆర్ఎస్ బూత్‌కమిటీ కార్యకర్తల సమావేశం పంజాల అనీల్ కుమార్ కాలనీలో నిర్వహించారు. ఈ కార్యక్రమంలో నాయకులు రిషి, అరవింద్, సుధామ, రాజు, సలీం, కట్ట ప్రవీణ్ తదితరులు ఉన్నారు.

## బీఆర్ఎస్ నేత ఇంట్లో పోలీసుల హల్‌చల్

- అర్ధరాత్రి 12 గంటలకు సోదాలు
- ఆగ్రహం వ్యక్తం చేసిన అరవింద్ రెడ్డి
- ఆందోళనకు దిగిన బీఆర్ఎస్ కార్యకర్తలు
- బీఎన్‌రెడ్డినగర్‌లో ఉద్రిక్తత

వనస్థలిపురం, నవంబర్ 21: ఎలక్షన్ ఫ్లైయింగ్ స్క్వాడ్ అధికారులు, పోలీసులు సోమవారం అర్ధరాత్రి బీఎన్‌రెడ్డినగర్‌లో హల్‌చల్ సృష్టించారు. బీఆర్ఎస్ బీఎన్‌రెడ్డినగర్ డివిజన్ అధ్యక్షుడు కటికరెడ్డి అరవింద్ రెడ్డి నివాసంలో ఆకస్మిక సోదాలు నిర్వహించారు. సోమవారం అర్ధరాత్రి 12 గంటల సమయంలో ఎలక్షన్ ఫ్లైయింగ్ స్క్వాడ్, పోలీసులు ఒక్కసారిగా ఆయన ఇంట్లోకి వచ్చారు. దీంతో అరవింద్ రెడ్డి కుటుంబ సభ్యులు భయభ్రాంతులకు గురయ్యారు. విషయం తెలుసుకున్న పార్టీ కార్యకర్తలు పెద్ద ఎత్తున ఆయన నివాసానికి తరలివచ్చారు. ఇంటి ముందు బైఠాయించి ఆందోళన చేపట్టారు. పోలీసులు అత్యుత్సాహం ప్రదర్శిస్తున్నారని నినాదాలు చేశారు. వనస్థలిపురం ఏసీపీ భీమ్ రెడ్డి, ఇన్‌స్పెక్టర్ జలంధర్‌రెడ్డి కార్యకర్తలకు నచ్చజెప్పారు. ఇంటిని పూర్తిగా సోదా చేసిన అధికారులు ఏమీ లేవని తేల్చి చెప్పారు. మాకు వచ్చిన విశ్వసనీయ సమాచారం మేరకు తనిఖీలు నిర్వహించామని పోలీసులు తెలిపారు. కాగా, కాంగ్రెస్, బీజేపీ అభ్యర్థులు కోట్ల రూపాయలు వెదజల్లుతున్నారని, వారి ఇళ్లలో తనిఖీలు నిర్వహించకుండా.. సుధీర్‌రెడ్డి గెలుపు కోసం కృషి చేస్తున్న తమను టార్గెట్ చేస్తున్నారని అరవింద్‌రెడ్డి ఆగ్రహం వ్యక్తం చేశారు.

**PUBLIC NOTICE**

General Public are hereby informed that my client Voruganti Shankar Lingam, Son of Voruganti Vishwanadham, aged about 56 years, Occupation: Business, Residing at H.No.4-137, Vinayaka Nagar Colony, Achampet, Mahabubnagar District, 509375 and Govindu Praveen Kumar, Son of Govindu Venkateshwarlu, Residing at H.No.22-57/2/A/4, Srinivasa colony, beside Sub registration office, shamshabad, Ranga Reddy district, 501218, is intending to purchase the Agriculture land in Survey No.70/^B, admeasuring Ac.0-0419 Gts or admeasuring 507 Square yards, Situated at Adibatla Village, Ibrahimpatnam Mandal, Ranga Reddy District, under Adibatla Municipality and bounded by North : Land of P. Yadi Reddy, South : Srimitra Venture, East : Land of P. Krishna Reddy, West : 33'-0" Wide Road from Payilla Sunitha, Wife of Late P. Chandra Reddy, for a valuable sale consideration and the seller is agreed to sell the above-mentioned schedule property to my client and executed the Agreement of sale, Dated On 7th day of October, 2023.

Any Person(s) having any right, title and interest in the schedule property and having any sort of objections shall contact the undersigned with all the relevant original documents of the objections, right, title and interest in the schedule property within 15 days of publication of this notice, else my client will proceed further and complete the sale transaction. No further objections will be entertained.

**KOTLA SUDHAKAR**
Advocate & Legal Advisor
H.No.7-3-23, Mallikarjuna Nagar,
Bairamalguda Village, Saroornagar,
Hydeabad-500079. Mobile No.0-9390626508
Dated 22/11/2023